9వ పాఠం నవంబరు 20-26

# వారి హృదయములు త్రిప్పుకొనిరి

**సబ్బాతు మధ్యాహ్నము :** **నవంబరు 20**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ద్వితి 5:22-29; 4:25-31; ద్వితి 30:1-10; మత్త 3:1-8; మార్కు 1:15; అపో.కా.2:37,38.**

**కంఠతవచనం : "అయితే అక్కడ నుండి నీ దేవుడైన యెహోవాను మీరు వెదకిన యెడల నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను వెదకునప్పుడు ఆయన నీకు ప్రత్యక్షమగును" ద్వితి 4:29.**

అతి సామాన్యమైన వాస్తవము మనందరిని అనుసరించుచున్నది. మనము పాపులమైతిమి. ప్రాథమికముగా మానవులు అవినీతికి పాల్పడుచున్నారనే భావమును అప్పుడప్పుడు కొంతమంది "నిపుణులు" ఎంతో వేదనతో ప్రకటిస్తూ ఉంటారు. మానవుడు స్వాభావికముగా అవినీతిపరుడు అనేది క్రైస్తవ భావమైయున్నది. మానవ చరిత్రను పరిశీలించినచో అనాది కాలము నుండి వారిని అవినీతి వెంటాడుచున్నదనుటలో సత్యముంది.

ఎవరైనను వారి హృదయములోనికి లోతుగా చూసుకున్నట్లయితే (రోమా 3:9-23). మానవులను గూర్చి రోమా 3:9-23లో వ్రాయబడిన విషయాలు యదార్థములే అనియు ముఖ్యముగా 23వ వచనములోని విషయాలు అందుకు నిదర్శనమని గ్రహించగలము. "ఏ బేధమును లేదు. అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23).

ఇటువంటి నేపథ్యములో దాని తరువాత వున్న వాక్యములో ఒక శుభవార్త ఉన్నది. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. (రోమా 3:24). ఈ గొప్ప వార్తకు సంబంధించిన అతి ముఖ్య విషయం ఏమిటంటే "మారుమనస్సు" పొందవలసియున్నది. మన పాపమును ఒప్పుకొని దాని విషయమై చింతించి దేవుని యొక్క క్షమాపణ కొరకై ప్రార్థించవలసియున్నది. మనము పాపులము కాబట్టి మన క్రైస్తవ అనుభవములో మారుమనస్సు పొందడము లేక పశ్చాత్తాపము చెందడం ఒక ప్రధాన భాగమైయున్నది.

ఈ వారము మనము ద్వితియోపదేశ కాండములో మారుమనస్సు అనే భావమును గూర్చి పరిశీలించబోవుచున్నాము.

-నవంబరు 27, సబ్బాతు దినమున ఈ వారము పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడవలెను.

ఆదివారం నవంబరు 21

## మి-ఇటెన్

అనేక భాషల వలెనె, బైబిలు భాషయైన హెబ్రీ భాషలో కూడా కొన్ని ప్రత్యేక పదములయొక్క భావము ఆ పదము యొక్క అసలు భావమునకు బదులు వేరే భావము వచ్చే విధముగా వాడుట జరిగియున్నది. అటువంటి పదము జాతీయము లేక నుడికారము (ఇడియం) అని అంటారు. పాతనిబంధన గ్రంథములో ఉన్న అటువంటి నుడికారమే "మి-ఇటన్" మి అనగా ఎవరు? అనే ప్రశ్నకు సూచన మరియు "ఇటన్" అనగా ఇస్తారు కాబట్టి 'మి-ఇటన్' అక్షరాలా తర్జుమా చేసినప్పుడు 'ఎవరు ఇస్తారు' అనే ప్రశ్నకు సూచనగా ఉన్నది.

అయితే పాతనిబంధనలో ఈ మాట ఒక కోరికను లేక ఎవరినైనా, ఏమైనా తప్పనిసరిగా కావాలనే భావమును సూచించుచున్నది.

ఉదా:- ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు నుండి తప్పించుకొనిన తరువాత అరణ్యములో వారు ఎన్నో సవాళ్ళను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు ఈ విధముగా పలికారు. "మేము యెహోవా చేతి వలన ఐగుప్తులోనే ఏల చావకపోతిమి" (నిర్గమ 16:3) "ఏల చావకపోతిమి?" అనే పద సముదాయము "మి-ఇటన్" నుండి వచ్చిన పదములే.

కీర్తన 14:7లో దావీదు "ఆహా సియోనులో నుండి ఇశ్రాయేలునకు రక్షణ కలుగునుగాక" అని పలికాడు. హెబ్రీ భాషలో "ఆహా" అనే పదము లేదు. దాని స్థానములో 'మి-ఇటన్" అనే పదము వాడబడెను.

యోబు 6:8లో "ఆహా నా విన్నపము నాకు నెరవేర్చబడునుగాక" ఈ వాక్యములో కూడా 'ఆహా' అని లేదు. మి-ఇటన్ అనే ఉన్నది.

**ద్వితి 5:22-29 కూడా చదువుడి. ముఖ్యముగా 29వ వచనమును చూడుడి. 'ఆహా' తర్జుమా చేయబడిన మాట 'మి-ఇటన్' నుండి తీసుకొనుట ద్వారా దాని అర్థము ఏమిటి?**

ఇక్కడ ప్రభువైన దేవుడు - సృష్టికర్తయైన దేవుడుగా ఆకాశమును, సమయమును మరియు పదార్థమును సృష్టించెను. తన నోటి మాట ద్వారా మన లోకమును ఉనికిలోనికి తీసుకొని వచ్చెను. ఆదాములోనికి జీవవాయువును ఊదినవాడు మానవజాతికున్న బలహీనతలు మరియు పరిమితులను గూర్చి మాట్లాడెను. స్వేచ్ఛా చిత్తమును గూర్చి వివరించెను. మహా సంఘర్షణ మధ్య దేవుడు కూడా స్వేచ్ఛా చిత్తమును లెక్క చేయకుండా మార్చివేయడని 'మి-ఇటన్' బయలుపర్చుచున్నది.

మానవులకు పాపము చేయుటకు స్వేచ్ఛ ఉన్నట్లు మనము ప్రభువును ఎన్నుకొనుటకు, ఆయన నడిపింపునకు అంగీకరించి, ఆయన ఆత్మకు స్పందించుటకు, మన పాపములనుండి, మారుమనస్సు పొందుటకు మరియు ఆయనను వెంబడించుటకు స్వేచ్ఛ కలిగియున్నాము. చివరిగా నిర్ణయము లేక ఎంచుకొనవలసింది మనము మాత్రమే, మరియు ఆ నిర్ణయమును మనము దినదినము, క్షణక్షణము తీసుకొనవలసియున్నది.

**రాబోవు కొన్ని దినములలో లేక కొన్ని గంటలలో నీవు తీసుకొనవలసిన నిర్ణయములు (ఎంచుకొనుట) ఏమిటి? నీ చిత్తమును దేవునికి సమర్పించుకొనుటకు ఎట్లు నేర్చుకొనగలవు? ఆయన శక్తితో నీవు సక్రమమైన నిర్ణయాలు తీసుకొనగలవా?**

సోమవారం నవంబరు 22

## నన్ను వెదకుడి మరియు నన్ను కనుగొనుడి

దేవునికి భవిష్యత్తును గూర్చిన జ్ఞానముఉందని బైబిలంతటిలోను రుజువగుచున్నది. భవిష్యత్తులో ఏమి సంభవించనైయుందో ఆయనకు ముందుగానే తెలుసునని అర్థము. లోక సంబంధమైన రాజ్యములు అధికారంలోనికి రావడం మరియు అవి పతనమైపోవడమునకు సంబంధించినది కావచ్చును (దాని7) కొందరి వ్యక్తిగత చర్యలు అవి సంభవించుటకు కొన్ని గంటలు ముందుగానే ఆయనకు తెలిసియుండవచ్చును. “యేసు అతని చూచి - ఈ రాత్రి కోడికూయకమునుపే నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను” (మత్తయి 26:34). ప్రభువైన యేసునకు ఆరంభము నుండి అంతము వరకు తెలిసినప్పటికి, మనము తీసుకొనే స్వేచ్ఛా నిర్ణయాలపై ఆయన ఎటువంటి అజమాయిషీ తీసుకొనడు. మన స్వేచ్ఛ నిర్ణయానికి మనలను వదిలివేస్తాడు. ఆ విధముగా ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన భూమికి తీసుకొనివచ్చినపుడు అక్కడ వారు ఏవిధముగా ప్రవర్తిస్తారో అనే విషయము ఆయనకు ముందుగానే తెలుసు.

**ద్వితీ 4:25-28 చదువుడి. వారికి వాగ్దానము చేయబడిన దేశములోనికి వారిని తీసుకొని వచ్చినపుడు వారు ఏమి చేస్తారని ప్రభువు ముందుగా చెప్పాడు?**

ఈ పై వాక్యములకు ముందున్న వాక్యాలలో వారు విగ్రహాలను తయారు చేసుకొనకూడదు. వాటిని పూజింపకూడదని ఇశ్రాయేలు ప్రజలకు ప్రభువు చాలా స్పష్టముగా చెప్పియున్నాడు (ద్వితీ 4:15-20) ఇవ్వవలసిన అన్ని హెచ్చరికలు ఇచ్చిన తర్వాత కూడా విగ్రహములవిషయమై, వాటిని పూజించే విషయమై వారు నిజముగా ఏమి చేస్తారో చెప్పియున్నాడు.

ద్వితీ 4:25లో చూచినట్లయితే పైన చెప్పినట్లు అంత త్వరగానే జరుగుతుందని

మోషే చాలా స్పష్టముగా తలంచాడు. వారు ఇప్పుడిప్పుడే అన్ని విషయాలు వింటున్నారు మరియు చూస్తున్నారు కాబట్టి అంత త్వరగా వారు విగ్రహారాధనలో పడిపోవుదురని ఊహించలేదు. సాధారణముగా కాలము గతించేసరికి విషయాలన్ని వినిన ఆ తరమువారు గతించినట్లయితే తరువాత తరము వారు ఆవిషయాలను మరచిపోయే జాడలుంటాయి (ద్వితీ 4:9) కాని ఇక్కడ ఆ తరము వారే మరచిపోయి దేవుడు చెప్పినట్లుగా విగ్రహారాధన చేసియున్నారు.

**ద్వితీ 4:29-31 చదువుడి. ఆ ప్రత్యేకమైన పరిస్థితులో వారికి ఏమి చేస్తానని ప్రభువు చెప్పెను?**

దేవునియొక్క కృప ఆశ్చర్యమును కలిగిస్తుంది. భయంకరమైన విగ్రహారాధనలో వారు పతనమైపోయినను, వారి పాపములవలన వచ్చు పర్యవసానములను పొందిన తరువాత వారి హృదయములను మార్పు చేసుకొని ప్రభువువైపు తిరిగిన యెడల వారిని క్షమించి దీవెనలను అనుగ్రహిస్తానని వాగ్దానము చేసెను.

ద్వితీ 4:30లోని "తిరిగి" అనే మాటకు "వద్దకు తిరిగి వచ్చుట" అని భావము. అనగా వారు ప్రభువు చెంతకు తిరిగి వెళ్ళినయెడల "టెషూవహ్" అంటే వారు మారుమనస్సు పొంది వెళ్ళినయెడల అని అర్థము.

**మారుమనస్సు పొందుటలో దేవుని యొద్దకు తిరిగి వెళ్ళుట అనే భావము ఇమిడియున్నది. మన పాపములు మనలను దేవుని నుండి వేరు చేసిన తరువాత వాటిని విడిచి తిరిగి ఆయన యొద్దకు వెళ్ళుట అని అర్థము.**

## మంగళవారం నవంబరు 23

## టెషూవహ్

ద్వితీయోపదేశకాండమంతటిలో ఒక ప్రధానమైన అంశము కనిపిస్తుంది. దేవునికి విధేయత చూపించి ఆశీర్వాదములు పొందలేక అవిధేయత చూపించిన యెడల దాని పర్యవసానమునకు తగినట్లు శ్రమలను అనుభవించుడి. అయితే నూతన నిబంధనలో ఈ తలంపులకు భిన్నముగా లేవు. "మోసపోకుడి. దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంటను కోయును. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంటను కోయును" (గలతీ 6:7,8).

మానవుడు పతనమైన తరువాత, పాపము చేయుట అనునది ఎంతో సులభమైనదిగాను మరియు స్వాభావికముగా ఊపిరి పీల్చుకున్నట్లుగా కనిపిస్తుంది. హెచ్చరికలను,

వాగ్దానములను ఉల్లంఘించుచున్నప్పటికి వారికివ్వబడిన ఆజ్ఞ భారమైనది కాదు. "నేడు నేను నీకాజ్ఞాపించు ఈ ధర్మమును గ్రహించుట నీకు కఠినమైనది కాదు. దూరమైనది కాదు" (ద్వితీ 30:11) ఏ పాపములను గూర్చి దేవుడు తన ప్రజలకు హెచ్చరిక చేసాడో ఆ పాపములలోనికే వారిలో అనేకమంది పడిపోయారు.

దేవుని ప్రజలు అటువంటి పతన స్థితిలో ఉన్నప్పటికి వారు గనుక వారికివ్వబడిన స్వేచ్ఛా చిత్తము ప్రకారము మారుమనస్సు పొంది దేవుని వైపు తిరిగినయెడల వారిని తిరిగి ఆయన చెంతకు చేర్చుకొనుటకు సిద్ధముగానే ఉన్నాడు.

**ద్వితీ 30:1-10 మరొకసారి చదవండి. తన ప్రజలు చెడు మార్గములను అనుసరించి జీవించుచున్నను, ఆయన ఏమి చేస్తానని దేవుడు చెప్పుచున్నాడు? దీవెనకరమైన ఈ వాగ్దానాలు ఏ షరతు మీద ఆధారపడియున్నవి?**

ఈ వాక్యాలలో ఉన్న భావము చాలా సామాన్యమైనదిగాను మరియు నేరుగా చెప్పబడింది. మీ జీవితమును చిక్కులలో పడవేసుకున్నట్లయితే మీకు, మీ కుటుంబమునకు వాటి ఫలితములు భయంకరముగా రాబోవుచుఉన్నవి. పాపము ఆవిధంగా పనిచేస్తుంది. అట్టి స్థితిలో కూడా మీరు మారుమనస్సు పొంది దేవునివైపు తిరిగినచో ప్రభువు నిన్ను తిరిగి ఆయన వద్దకు తీసుకొని ఆశీర్వదిస్తాడు.

ఇటువంటి అనేక సందర్భాలలో ఒకే హెబ్రీ పదము నుండి వచ్చిన మాట "టెషూవహ్" ఈ వాక్యాలలో కనిపిస్తుంది. ద్వితి 30:2లో "నీ దేవుడైన యెహోవా వైపు తిరిగి" అని చెప్పబడియున్నది. (ద్వితీ 30:8)ను చాలాసార్లు ఈవిధముగా తర్జుమా చేయబడినది. అందులో తప్పులేదు. నీవు తిరిగి వచ్చి నేడు నీకు ఆజ్ఞాపించిన ఆయన ఆజ్ఞలన్నింటిని గైకొనుచుందువు. దానిని ఉన్నది ఉన్నట్లు తర్జుమా చేసినయెడల ఈవిధముగా ఉంటుంది "మరియు నీవు తిరిగి వచ్చి దేవుడైన యెహోవా స్వరమునకు విధేయత చూపుదువు" అని చెప్పవచ్చును. చివరిగా ద్వితీ 30:10లో ఈవిధముగా ఉన్నది. "నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ దేవుడైన యెహోవా వైపు మళ్ళినపుడు" అనే ఈ వాక్యములో మళ్ళినపుడు అనే ఈ వాక్యములో మళ్ళినపుడు అనే మాటకు "తిరిగివచ్చినపుడు" అనే మాటయైయుంది. ఇంకొక మాటలో చెప్పాలంటే ఏమి సంభవించినా వారు నిబంధనను ఏవిధంగా ఉల్లంఘించినా దేవుడు వారిని విడువలేదని అర్ధమగుచున్నది.

**ఇశ్రాయేలీయులందరికి మారుమనసు అవసరమనేది ప్రధానాంశము అన్ని వచనాల్లో కన్పిస్తుంది. నేడు మనము కూడా విశ్వాసులముగా దేవునితో చేసుకొనిన నిబంధన అనేకసార్లు మీరుచున్న మనకు కూడా మారుమనస్సు ఏవిధముగా అవసరమైయున్నది?**

బుధవారం నవంబరు 24

## మీ పూర్ణహృదయముతో

భక్తి మార్గము విడిచిన వారు లేక విశ్వాసఘాతుకులు, పాపుల యెడల దేవుడు తన కృపను మరియు మంచితనమును గూర్చి ద్వితి 30:1-10 వివరించుచున్నది. చివరికి పాపులు మరియు విశ్వాసఘాతుకులను కూడా దేవుడు ప్రత్యేకమైన విధముగా ఆశీర్వదిస్తున్నాడు. "ఏలయనగా మనము ఆయనకు మొఱ్ఱపెట్టునప్పుడెల్ల మన దేవుడైన యెహోవా మనకు సమీపముగా నున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగా నున్నాడు" (ద్వితి 4:7). ఆ విధముగా దేవుడు వారియెడల ఎన్ని చేసినప్పటికి మరియు వారి పాపకార్యములను సమర్థించుకొనుటకు లేక క్షమించమని అడగటానికి వారికి నిజమైన కారణములేకపోయెను. అప్పటికే వారు పాపము చేసియున్నారు. అయినప్పటికి వారికి ఏమి అనుగ్రహించబడెను?

**ద్వితి 30:1-10లో ఇశ్రాయేలు ప్రజల యొక్క మారుమనస్సును గూర్చి దేవుని చెంతకు వారు తిరిగి వచ్చినయెడల (టెషూవహ్) వారికి ఏమి అనుగ్రహించబడును అనే విషయాలు ఉన్నవి. దేవుడనుగ్రహించె దీవెనలను పొందుటకు ఏమి అవసరమైయున్నది. నిజమైన మారుమనస్సులో ఏమి ఇమిడియుందనే విషయములో నేడు మనకు అది ఏమి బోధిస్తుంది?**

చివరికి వారు దేవునియొద్దకు తిరిగి రావాలనే స్వేచ్ఛా నిర్ణయము తీసుకొని ఆయనకు వారి పూర్ణహృదయముతో విధేయత చూపించవలసియున్నారు. ఇక్కడ గమనించినట్లయితే అసలైన విషయము వారి హృదయములు. ఎందువలనంటే వారి హృదయము దేవునితో సరియైన సంబంధమును కలిగియున్నచో వారి క్రియలు, హృదయ తలంపులను అనుసరిస్తాయి. అనగా వారు విధేయులైయున్నట్లయితే దేవునితో మంచి సంబంధమును కలిగియుంటారు.

అందువలననే వారు మారుమనస్సు పొంది ఆయన చెంతకు తిరిగి వచ్చినచో ఆయన వారిలో ఉండి పనిచేయును. వారి హృదయములకు సున్నతి చేయబడును. వారు బానిసలుగా బంధింపబడియున్నపుడు కూడా వారు దేవుని యొద్దకు తిరిగి రావడానికి ఎన్నిక చేసుకొనవలసియున్నారు. అపుడు వారిని తన చెంతకు, వాగ్దానము చేయబడిన దేశమునకు తీసుకొని వెళ్ళును. అందుకు వారు వారి పిల్లలు జీవించునట్లుగ పూర్ణ హృదయముతోను, పూర్ణఆత్మతోను దేవునిని ప్రేమించవలసియున్నారు.

"చివరిగా దేవుని ప్రేరేపణకు స్పందిస్తూ (అపొ.కా.5:31), వారి పాపముల

నిమిత్తమై యదార్థముగా మారుమనసు పొందవలసియున్నారు. వేరొక చారిత్రాత్మక సందర్భమును గురించి చర్చించుచు ఎలెన్ జి వైట్ ఈ విధముగా వ్రాసారు. దేవుని పరిశుద్ధ ధర్మశాస్త్రమును ఉల్లంఘించుట ద్వారా ఆయనను అగౌరవపర్చినందుకు దేవుని ప్రజలు దుఃఖించలేదు గాని వారు చేసిన పాపముల వలన కలిగిన దుఃఖము మరియు వేదనలను బట్టి దుఃఖించారు. పాపమును గూర్చి విచారించే దానికన్నా నిజమైన మారుమనస్సు అంతకు మించినదై యుండును. అది దుర్మార్గము చేయకుండా ఉండుటకు దృఢమైన సంకల్పముతో దూరముగా వెడలుట నిజమైన మారుమనసుకు నిదర్శనము" ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 557, ఈ సత్యమునే మనము ద్వితి 30:1–10లో చూడగలము.

**పాపమును గూర్చి చింతించకుండా పాపము చేయుట వలన కలుగు ఫలితాలను గూర్చి చింతించుట అనే విషయములో ఆ రెండింటి మధ్యనున్న తేడాను ఏవిధంగా తెలుసుకొనగలము? ఆ తేడాను కనుగొనుట ఎందుకు ప్రాముఖ్యము?**

గురువారం నవంబరు 25

## మారుమనస్సు పొంది మరియు మార్పు చెందుట

నూతన నిబంధన మారుమనస్సు అనే భావముతో నిండియున్నది. ఉదా: బాప్తిస్మము ఇచ్చిన యోహాను తన సువార్త పరిచర్యను మారుమనస్సు అనే పిలుపుతో ప్రారంభించాడు.

**మత్తయి 3:1–8 చదువుడి. "తిరిగిరండి" అనే భావమును ఈ వాక్యములలో ఏవిధంగా కనిపిస్తుంది? ఇంకొక మాటలో చెప్పాలంటే యోహాను చెప్పుచున్న విషయము. ద్వితియోపదేశకాండములో ప్రతిబింబించుచున్నదా? యోహాను మాటలు ప్రత్యేకించి పరిసయ్యులకు, సద్దూకయ్యులకు ఎందువలన సంబంధము కలిగియున్నవి?**

మారుమనస్సు పొందుడి అనే పిలుపుతోనే యేసు కూడా తన పరిచర్యను ఆరంభించెను.

**మార్కు 1:15 చదువుడి. ఏమి చెప్పుచున్నాడు? మారుమనస్సును సువార్తతో ఎందుకు ఆయన సంబంధము కనుపర్చాడు?**

మత నాయకులతో యోహాను ప్రత్యేకించి మాట్లాడినను, లేక యేసు ఇశ్రాయేలు దేశమంతటితో మాట్లాడిన ఇద్దరి భావము మాత్రము ఒక్కటే. మనము పాపులము. యేసు పాపులను రక్షించుటకు వచ్చినా, మన పాపముల విషయమై మారుమనసు చెందవలసియున్నాము. ఆ మారుమనస్సు ఒక విశ్వాసఘాతకుని యొద్ద నుండి గాని లేక విశ్వాసియైన క్రైస్తవుడు పాపములో పడిపోవుటను బట్టి గాని, లేక నూతనముగా క్రైస్తవునిగా

మార్పు చెందిన వారి నుండి గాని రావచ్చును. మన పాపపు స్థితిని మనము ఒప్పుకొని, పాపములనిమిత్తమై (పాపములయొక్క ఫలితములనుబట్టి కాదు) మారుమనస్సు ప్రకటించవలసియున్నాము. ఆ పాపములను విడిచి పెట్టుటకు తెలివిగా నిర్ణయాన్ని తీసుకొని యేసు యొక్క యోగ్యతలపై పూర్తిగా ఆధారపడి వలసియున్నాము. "నీ దేవుడైన యెహోవా మాటను జాగ్రత్తగా వినవలెను" (ద్వితి 15:5).

ద్వితియోపదేశకాండములో మారుమనస్సుకు సంబంధించిన భావము ఎట్లు తెలియజేయబడెనో అదే భావము నూతన నిబంధనలో కూడా మారుమ్రోగుచున్నట్లు కొంతమంది బైబిలు నిపుణులు కనుగొన్నారు. ఉదా: యేసును సిలువ వేసిరని ఇశ్రాయేలీయులను పేతురు నిందిస్తున్నపుడు అనేకమంది ప్రజలు "వారి హృదయములలో నొచ్చుకొని సహోదరులారా మేమేమి చేతుమని పేతురును మరియు కడమ అపొస్తలులను అడిగిరి" (అపొ.కా.2:37) అనగా పాపములు గ్రహించినవారై, దాని నిమిత్తము వారు చింతించిరి. (హృదయములో నొచ్చుకొనిరి) అటు తరువాత వారు దేవునికి వ్యతిరేకముగా నేరము చేసారు కాబట్టి ఆ విషయమై దేవునితో తిరిగి సంబంధమును నెలకొల్పుకొనుటకు ఇప్పుడు వారేమి చేయాలో తెలుసుకొనుటకు ఆసక్తిని చూపించారు.

మనందరి పరిస్థితి కూడా ఆ విధముగానే ఉంది కదా. అందరమూ దేవునికి వ్యతిరేకముగా పాపము చేసిన పాపులమే కదా?

**అపొ.కా. 2:28 చదువుడి. ఇశ్రాయేలు ప్రజలు అడిగిన ప్రశ్నకు పేతురు ఏవిధముగా స్పందించాడు? ఈ సంఘటన నిజమైన మారుమనస్సు చెందుటకు వెనుక ఉన్న సూత్రమును ఏవిధముగా బయలుపర్చుచున్నది?**

## శుక్రవారం నవంబరు 26

## అదనపు అధ్యయనము

క్రైస్తవ అనుభవములో ముందుకు పోయే ప్రతి మెట్టు యొద్ద మన మారుమనస్సు తీవ్రమవుతుంది. ప్రభువైన దేవుడు ఎవరిని క్షమించెనో, ఎవరిని తన ప్రజలని గుర్తించాడో వారినుద్దేశించి "అప్పుడు మీరు మీ దుష్ప్రవర్తనను, మీరు చేసిన దుష్క్రియలను బట్టియు, మిమ్మును మీరు అసహ్యించుకొందురు" (యెహెజ్కేలు 36:31) మరియు ఆయన ఇంకా ఈ విధముగా పలికియున్నాడు. "నేను యెహోవానని నీవు తెలిసికొనునట్లు నేను నీతో నా నిబంధనను స్థిరపరచెదను. నీవు చేసినది అంతటి నిమిత్తము నేను ప్రాయశ్చిత్తము చేయగా దానిని మనస్సునకు తెచ్చుకొని సిగ్గుపడి సిగ్గుచేత నోరు మూసికొందువు. ఇదే యెహోవా

వాక్కు (యెహె 16:62,63) తనను తాను హెచ్చించుకునే విషయములో మన నోరు సిగ్గుచేత మూసికొనియుండును. మన అవసరతలన్ని క్రీస్తునందు మాత్రమే సమకూడును. “నాయందు అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుట లేదు” (రోమా 7:18). మరియు “అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరిదేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువవేయబడియున్నాము” (గలతీ 6:14). – ఎలెన్ జి వైట్ క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 202.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మనము మారు మనస్సు పొందినను, అదేదే మన గొప్పతనము అనే ఉచ్చులో పడిపోకుండా ఏవిధముగా జాగ్రత్త పడగలము? ఏ విషయాలు మనలను దేవుని యెదుట నిర్దోషులముగా నిలువబెట్టును? దేవుని యెదుట న్యాయముగా ఎట్లు ఉండగలము?

2. అంతట ప్రభువును అప్పగించిన యూదా, యేసుకు శిక్ష విధించుట చూచినపుడు ఎంతో వేదనతో తాను తీసుకున్న 30 వెండి నాణెములను తిరిగి ఇచ్చివేయుటకు ప్రధాన యాజకుని యొద్దకు, పెద్దల యొద్దకు తీసుకొని వచ్చి “నిరపరాధి యొక్క రక్తమును అప్పగించుట ద్వారా నేను పాపము చేసితిని” అని వారితో చెప్పెను. అందుకువారు “దానితో మాకేమి పని? నీవే దానిని చూచుకొనుము అని చెప్పిరి. అంతట అతడు ఆ నాణెములను దేవాలయములో విసిరివేసి, అచట నుండి వెళ్ళి ఉరివేసుకొనెను” (మత్తయి 27:3-5). యేసునకు అతడు చేసిన పనికి యూదా ఇస్కరియోతు విచారమును వ్యక్తపర్చెను, అతని చర్యలు ఎందుచేత నిజమైన మారుమనస్సుగా పరిగణించబడలేదు?

3. వాస్తవముగా మానవుని యొక్క పాపపు స్థితిని బట్టి ఇతరుల యెదుట మరియు దేవుని యెదుట అణకువగలిగి ప్రవర్తించే విధముగా జీవితము ఎందుకుంటుంది? పాపము ఎంత చెడ్డదో చూపించుటకు, మనలను రక్షించుట కొరకు, దేవుని కుమారుడు సిలువ మీద మరణించాడు అనే ఎందుకు చెప్పవలసివచ్చెను?

❖❖❖